## సరస్వతీ దేవి అలంకారంలో జొన్నవాడ కామాక్షితాయి



**బుచ్చి అక్టోబర్ 20 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా కామాక్షితాయి అమ్మవారు వేణ చేతబూని సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని పరవశించారు. ఈకార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణా, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

## సరస్వతి దేవి అలంకారంలో శ్రీ కలుగోళ శాంభవి



**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త** కావలి గ్రామదేవత శ్రీ కలుగోళ శాంభవి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి హంసవాహన సేవ ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కసవరాజు కృష్ణమోహన్, ఆచారపు కర్తలు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## శ్రీ సరస్వతిదేవి అలంకారంలో రాజరాజేశ్వరి



**కోవూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శుక్రవారం ప్రాతఃకాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, లలితా సహస్రనామ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బొమ్మిరెడిన మహేంద్రరెడ్డి-మమత దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్ రెడ్డి, రుత్వికులు శేఖర్‌స్వామి, సతీష్‌స్వామి, భక్తులు ఉన్నారు.

## సరస్వతి దేవి అలకారంలో కన్యకాపరమేశ్వరి



**నెల్లూరు, అక్టోబరు20 ప్రభాతవార్త-విద్య** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నగరంలోని స్థానిక స్టౌన్‌హౌస్ పేటలో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అర్చక స్వాలుము ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేవారు. సాయంత్రం మూల విరాట్‌కు పెన్సిల్స్, పెన్నులతో ప్రత్యేకంగా అలకరించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ మాట్లాడుతు సర వ్తి దేవీ అలంకారంకోసం స్టేషనరి సామాను వినియోగించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించటం జరిగిందన్నారు. నేడు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కావటంతో భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి విచ్చేసినా వారికి ఇబ్బందులు కలుగకుండా అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంతాన లక్ష్మీ దేవిగా ఆధిలక్ష్మీ అమ్మవారు




**పెంచలకోన(రాపూరు), అక్టోబరు20ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న దశరా శరన్నవరాత్రోత్సవాలలో బాగంగా అరవ రోజైన శుక్రవారం అమ్మవారు సంతాన లక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి పట్టువస్త్రాల సమర్పణ పూలాంగి సేవ, అమ్మవారి ఉత్సవ మూర్తికి పాలు, పెరుగు, నెయ్యి, తేనే. పంచదార, పలురకాలైన పండ్ల రసాలు, వివిధ సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం), నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమ పూజా, ప్రాకారోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. భక్తులకు కావలసిన వసతి, బోజన సౌకర్యాలను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి నారాయణలు పర్యవేక్షించగా స్వామి వారి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో ఆలయ ప్రధానార్చకులు గూండ్లూరు సీతారామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు నిర్వహించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలకు ఉభయకర్తలుగా రాపూరుకు చెందిన పాలవల్లి హరనాథ్, గోనుపల్లి గ్రామానికి చెందిన ఎగిటీల సుధాకర్ రావు, పెరుమాళ్ల ప్రసాద్‌లు వ్యవహరించారు.

## అంకాళ పరమేశ్వరీ దేవికి శ్రీ సరస్వతీ దేవి అలంకారం



**వేపినాపి(రాపూరు), అక్టోబరు20ప్రభాతవార్త** భక్తుల కోంగు బంగారంగా విరాజిల్లుతున్న రాపూరు మండలంలోని వేపినాపి గ్రామ దేవత శ్రీ అంకాళ పరమేశ్వరీ దేవికి నిర్వహిస్తున్న శరన్నవంత్రోత్సవాలలో బాగంగా అరవ రోజైన శుక్రవారం అమ్మవారికి శ్రీ సరస్వతీ దేవి గా అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజాలు, నూతన వస్త్రాల సమర్పణ, పూలంగీ సేవ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి శ్రీ సరస్వతీ దేవి అలంకారం చేశారు. మద్యాహ్నం తోచం గ్రామానికి చెందిన భజన గురువు గండె మస్తానయ్య ఆధ్వర్యంలో పండరి భజన, జానపదకోలాటం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పాపకన్ను వేణుగోపాల రెడ్డి దంపతులు, పాపకన్ను మధుసూధన్ రెడ్డి దంపతులు, పాపకన్ను దయాకర్ రెడ్డిలు అమ్మవారి పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.





నెల్లూరు ఇరుకళల పరమేశ్వరి, శ్రీ రాజరాజేశ్వరి ఆలయాల్లో..

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## కావలి శివాలయంలో మాతంగీశ్వరి దేవి అలంకారం



**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి యున్న శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయంలో నవరాత్రోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం మాతంగీశ్వరి దేవి అలంకారాన్ని భక్తులు దర్శించుకున్నారు. శివాలయం వంశపారంపర్య ప్రధాన అర్చకులు ఎ.ఆర్.ఎస్.శశిధర్‌గురుకుల్ ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం



**ముత్తుకూరు, అక్టోబర్20, ప్రభాతవార్త** ప్రతి పేదవారికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు. శుక్రవారం మండలంలోని కృష్ణపట్నంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును సందర్శించి ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడే లేని విధంగా పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలు ఆనందంగా ఉండాలనే గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంట్లో ఆరోగ్య పరీక్షలు చేసి, ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నిష్ణాతులైన వైద్యులచే వైద్య సేవలు అందించడం, 172 రకాల మందులను పంపిణీ చేయడం, కంటి పరీక్షలు చేసి అద్దాలు అందించడం, అపరేషన్లు అవసరమైన వారికి నెట్వర్క్ ఆసుపత్రులకు పంపి పూర్తిస్థాయిలో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. పేద ప్రజలకు ఏం అవసరమో ఆలోచిస్తూ ఇంటి గడప దాటి బయటకు రాకుండా ఆసాధారణ నిర్ణయాలతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైద్యాన్ని కూడా పేదల గడప వద్దకే తీసుకొచ్చారన్నారు. భారతదేశంలో ఎక్కడా కూడా ఇలాంటి కార్యక్రమాలు లేవని, ఈ ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. పేదవాడు ధనవంతుడితో సమానంగా వైద్యం పొందేందుకు ఆరోగ్యశ్రీ రూపొందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిది అయితే సుమారు మూడు వేలకు పైగా వ్యాధులను ఆరోగ్యశ్రీ చేర్చి పేదవాడికి మరింత ఆరోగ్య భద్రత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రతి కుటుంబంలో ఆనందం నింపేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**కృష్ణపట్నం అభివృద్ధికి పెద్దపీట.......**

కృష్ణపట్నం పోర్టుకి సమీపంలో ఉన్న కృష్ణపట్నం గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి చెప్పారు. సమీపంలో ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు 75శాతం ఉద్యోగాలు కల్పించేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో కూడా చట్టం చేసినట్లు ఆయన చెప్పారు. అన్ని కంపెనీల యాజమాన్యాలకు కూడా ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అలాగే గ్రామంలో మట్టి రోడ్డు లేకుండా సిమెంటు రోడ్లు నిర్మించామని, ఇంకా ఎక్కడైనా మట్టి రోడ్డు మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే వెంటనే సిమెంటు రోడ్డు మంజూరు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తే ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు జయలక్ష్మీ, సర్పంచ్ వజ్రవతమ్మ, సచివాలయ కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, మామిడాల శ్రీనివాసులు, ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, ఈవోఆర్డి హేమంత్, పంచాయతీ కార్యదర్శి మస్తానయ్య, ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి వెంకట రమణయ్య, ఎంపీడీవో ప్రత్యూష, తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి, పసుపులేటి గోవిందయ్య, కట్టా సుబ్బయ్య, రాగాల కోదండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల వారోత్సవాలు



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 20, ప్రభాతవార్త** నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ తన ఛాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలీసు అమర వీరుల వారోత్సవాలు విజయవంతం చేయాలని తెలిపారు. అక్టోబర్ నెల 21 నుండి 21వరకు పోలీసు అమర వీరుల వారోత్సవాలను నిర్వహించేందుకు సిద్దమైన జిల్లా పోలీసు శాఖ, విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో కీలకమైన పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి విలేకర్ల సమావేశం నిర్వహించారు. అక్టోబర్ నెల 22నుంచి 31వ తేదీ వరకు సమాజ భద్రత కోసం అసాంఘిక శక్తుల అణిచివేత, పోలీసుల త్యాగం, పరాక్రమాలు కనపరిచే పోలీసు బ్రేవరీస్ చిత్రాలను జిల్లా వ్యాప్తంగా సినిమా హాళ్లలో, స్థానిక కేబుల్ టీవీలలో ప్రదర్శింపనున్నారు. పోలీసు కుటుంబాలలోని మహిళలు, మహిళా పోలీసు ఉద్యోగులు వినియోగించుకోగలరు. అక్టోబర్ 26 నుండి 27వ తేదీ వరకు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌తో పాటు సబ్ డివిజన్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్‌ల స్థాయిలో ఓపెన్ హౌస్‌లు నిర్వహించనున్నారు. పోలీసులు నిత్యం వినియోగించే సాధనలు, పరికరాలను ప్రదర్శించి విద్యార్ధులు, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేయనున్నారు. పోలీసు స్టేషన్ల రికార్డుల నిర్వహణ గురించి తెలియజేయనున్నారు. పోలీసుల దర్యాప్తులో కీలక భూమిక పోషించే బీడీ టీమ్, డాగ్స్ బృందం విన్యాసాలు ప్రదర్శించనున్నారు. ఈనెల 24నుండి 27వరకు జిల్లా వ్యాప్తంగా చర్చా వేదికలు వక్తృత్వపు పోటీలు నిర్వహించనున్నారు. ఈనెల 28న వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసులు తమ పరిధిల్లో మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి సామాజిక సేవను చాటనున్నారు. ఈనెల 30న పోలీసు అమరుల కుటుంబాల్లోని ప్రత్యేక సాధకులకు సన్మానం చేస్తామని తెలిపారు. ఈనెల 30న పోలీసు అమరుల కుటుంబాల్లోని ప్రత్యేక సాధకులను గుర్తించి వారికి సన్మానం చేయడం, వారి సేవలను కొనియాడతామని వివరించారు. ఈనెల 31న సమైఖ్యతా పరుగు(రన్ ఫర్ యూనిటీ), ఏక్తా దివస్ సందర్భంగా సమైక్యత భావాన్ని చాటుతూ ప్రజల సహకారంతో నిర్వహించనున్నారు. ఈనెల 31న పోలీసు అమర వీరుల వారోత్సవాలు ముగియనున్నాయని ఎస్పీ తెలియజేశారు.

## బాల్యవివాహాలు నిర్మూలన, వివిధ చట్టాలపై అవగాహన సదస్సు

**నెల్లూరు టౌన్, అక్టోబర్ 20, ప్రభాతవార్త** బాల్య వివాహాలు నిర్మూలన, బాలల హక్కులు, బాలలపై జరిగే దోపిడి లైంగిక వేదింపులు తదితర చట్టాలపై అవగాహన సదస్సు నెల్లూరు నగరంలోని గాంధీ నగర్ మహిళా ప్రాంగణం కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసీడీఎస్, ఐసీపీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. బాల్య వివాహాలు, ఫోక్సో చట్టం, గుడ్ చట్ బ్యాడ్ టచ్, మానవ అక్రమ రవాణా అందుకు సంబంధించిన చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల సూపర్‌వైజర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారిత అధికారి బి.హేన సుజన హాజరై సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించారు. బాలికలందరూ జీవితంలో కష్టంతో కాకుండా ఇష్టంతో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిక రావాలని, చిన్న వయస్సులో బాల్య వివాహం చేసుకోరాదని, చేసుకుంటే వచ్చే నష్టాలు, ఇబ్బందులు గురించి, బాల్య వివాహ చట్టం గురించి వివరించారు. వింజమూరు ఐసీడీఎస్ సీడీపీఓ పద్మజా మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌లోని కిశోర్ బాలికలకు బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించాలన్నారు. సీహెచ్ సుమత మాట్లాడుతూ బాల్య వివాహ చట్టం, జీవో ఎంఎస్ నెంబరు 21, 39, ఫోక్సో చట్టం, మానవ అక్రమ రవాణా, జిల్లాలో బాలలపైన జరుగుతున్న లైంగిక దోపిడీలు, వేదింపులు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, చైల్డ్ లైన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన, ప్రాజెక్టులోని సూపర్‌వైజర్లు, వైసీపీ అధికారిణి సీహెచ్ సుమత, మంజుల, సుమ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి



**ఆత్మకూరు, అక్టోబర్20, ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని, విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసుల త్యాగాలు మరువలేనివని, పోలీసు అంటేనే పట్టుదల, ఓర్పు, సహనం, శాంతిభద్రతలను కాపాడేందుకు వారు చేసే కృషి మరువలేనిదన్నారు. విధినిర్వహణలో ఉన్న పోలీసులకు ప్రజలు సహకారం అందించాలన్నారు. 1959అక్టోబర్21న డియస్పీ కరమ్‌సింగ్ నేతృత్వంలో పంజాబ్‌కు చెందిన 21మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియోచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సిఆర్‌పిఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో ధీటుగా ఎదురొడ్డి పోరాడిందని ఆపోరాటంలో 10మంది భారతజవాన్లు ప్రాణాలను కోల్పోయారన్నారు. భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్‌స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపుదిద్దుకుందన్నారు. ప్రతి ఏడాది అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీగా మారిందన్నారు. భవిష్యత్తులో పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధినిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అమరులైన పోలీసులను స్మరించుకోవాలని ఆయన కోరారు.

## సరదాగా ఈతకు వచ్చి యువకుడు గల్లంతు





**కోవూరు, అక్టోబర్20 ప్రభాతవార్త :** సరదాగా పెన్నానదిలో ఈతకు వచ్చిన ముగ్గురు యువకుల్లో పి. హరికృష్ణ అనే యువకుడు గల్లంతైన సంఘటన కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం సమీపంలోని పెన్నానది ప్రాంతంలో గురువారం చోటు చేసుకుంది. నెల్లూరులోని బాలాజీనగర్‌కు చెందిన పి. హరికృష్ణ, శివయ్య మరో స్నేహితునితో కలిసి గురువారం యథావిధిగా పెన్నానది ఈతకు వచ్చారు. ఈ నేపథ్యంలో హరికృష్ణ కొంచెం లోతులోకి పోగా అక్కడి నుంచి తిరిగి రాలేకపోయాడు. వెంటనే హరికృష్ణ స్నేహితులు ఈ సమాచారాన్ని కోవూరు పోలీసులకు, హరికృష్ణ బంధువులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల ద్వారా గల్లంతైన హరికృష్ణను వెతికించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ పెన్నానదిలో లోతైన ప్రాంతాలకు ఎవరూ వెళ్లకుండా సహకరించాలని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## కలువాయిలో జగనన్నకు చెబుదాం



**కలువాయి అక్టోబర్ 21 ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మానాద్ అన్నారు. కలువాయిలోని మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం జగన్ననకు చెబుదాం నిర్వహించిన కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ పాల్గొన్నారు. మండలంలోని ప్రజలు పలు సమస్యలపై వినతిపత్రం ద్వారా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. మండలంలోని పలువురు సమస్యలను ప్రత్యేకంగా జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ద్వారా జాయింట్ కలెక్టర్‌తో చర్చించి సమస్యలు పరిష్కార దిశగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్‌ని జడ్‌పిటిసి కోరారు. 1906 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజల సమస్యలు తెలియజేస్తే వాటిని త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక స్దాయిలో ఆడిట్ మెకానిజాన్ ఏర్పాటు చేసిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో డ్వామా పీడి, ఆర్‌డిఒ, జిల్లా స్దాయిలో అధికారులు తహసిల్దారు స్వర్ణ, ఎంపిడిఒ గోవర్దన్, విఒపిఆర్‌డి నారాయణ, ఎంఇఒ-1,2 బాలకృష్ణారెడ్డి, శేషగిరిరావు, ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, ఎంపిటిసిలు సర్పంచ్‌లు ప్రజలు పాల్గొన్నారు.

## జ్వాలాముఖి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి



**తోటపల్లి గూడూరు, అక్టోబర్20, ప్రభాతవార్త** భక్తుల కొంగు బంగారమైన శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

విజయదశమి దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం మండలంలోని వరిగొండలోని జ్వాలాముఖి అమ్మవారి ఆలయాన్ని మంత్రి దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రికి మంగళ వాయిద్యాలతో ఆలయ అర్చకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి అమ్మవారికి చీరసారెను సమర్పించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ భక్తుల కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలకమండలి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అలాగే దాతలు, భక్తుల సహకారంతో ఆలయంలో మౌళిక వసతుల కల్పనపై దృషి సారించి అభివృద్ధి పనులను చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా గుడూరు విష్ణు మోహన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ రవీంద్రయ్య, ఈవో తాతా శ్రీనివాసులు, తహశీల్దార్ లావణ్య, ఎంపీడీవోహేమలత, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యసం



**బుచ్చి అక్టోబర్ 20 ప్రభాతవార్త** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో సరస్వతీదేవి అలంకారంలో వున్న అమ్మవారి వద్ద విద్యార్దులకు నోటిబుక్స్ పంపిణి చేశారు.కొంతమంది చిన్నారులకు ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపార్ఝుల గిరికృష్ణా, పాలక మండలి సభ్యులు గుమ్మా రఘురామయ్య విద్యాబాస్యం చేసి చిన్నారులకు నోటిబుక్స్ అందజేశారు. సరస్వతీపూజ ఉభయ కర్తలుగా సింగరాయకొండకు చెందిన లక్కాకుల శ్రీమన్నారాయణ, బివీ సుబ్బారావు, వారి స్నేహితుల సహకారంతో విద్యార్దులకు నోటిబుక్స్ అందజేశారు. భక్తుల సౌకర్యార్ధం నారాయణ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ చేనేత వస్త్ర సంస్ధ కమీషనర్ వారి ఉత్తర్వులు మేరకు దేవస్దాన ప్రాంగణంలో నాణ్యమైన చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గాయిత్రి దేవి అలంకారంలో శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మీమ్మ అమ్మవారు



బుచ్చి అక్టోబర్ 20 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని కాశీపాళెంలో శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవస్ధా నంలోశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు గాయిత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చా రు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని తరలించారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగాపైడా రామయ్య భార్య రమణమ్మల జ్ఞాపకార్ధం కుమారుడు పెంచల స్వామి-సుజన మనవడు పెంచలక్రిష్ణ, జ్యోత్స్న, మనవరాలు పెంచల లక్ష్మీ, సుకుమార్ వ్యవహారించారు.కళ్యాణ వేంకటేశ్వర మార్కేండేయ వారిచే కోలా ప్రదర్శన నిర్వహిం చారు.ార్యాక్రమాలను ఆలయ కమీటి అద్యక్షులు బండారు వేణుగోపాల్, కార్యదర్శులు సరాబు వెంకట నాగేశ్వరరావు, అమర్తలూరు రాజా రమేష్, కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

## మహాలక్ష్మీ అలంకారంలో శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారు



**బుచ్చి అక్టోబర్ 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం కాశీపాళెంలోని శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు మహాలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని డబ్బుతో అలంకరించారు.భక్తులు పెద్దఎత్తున పాల్గోని అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరిం చారు. ఉధయకర్తలుగా కీర్తి శేషులు గాదంశెట్టి గురువయ్య- వెంకటంత్నమ్మ, వేమా మహేశ్వరరావు, వెంకటరమాదేవి, వ్యవహారించారు. ప్రత్యేకంగా పూలంగిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వెండి చీర అలంకారం నిర్వహించారు.భక్తులకు ప్రసాదం అందజేశారు.కా ర్యాక్రమాలను ఆలయ కమీటి అద్యక్షులు బండారు వేణుగోపాల్, కార్యదర్శులు సరాబు వెంకట నాగేశ్వరరావు, అమర్తలూరు రాజా రమేష్, కమీటి సభ్యులు పర్యవేక్షించారు.టైగర్ మహ్మద్ వారిచే మ్యాజిక్ షో మరియు సినీనృత్య ప్రదర్శన నిర్వహించారు.

## శివాలయానికి సరస్వతీదేవి విగ్రహం బహూకరణ



**అనుమసముద్రంపేట, అక్టోబర్20,ప్రభాతవార్త** : ఏఎస్‌పేట మండలం చిరమన లోని శివాలయానికి దాతలు కర్నాటి మధుసూధన్‌రెడ్డి-రాధ దంపతులు నూతన సరస్వతీదేవి పంచలోహ విగ్రహాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆలయ ఆవరణలో పూజారులు సురేష్‌స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతీదేవి విగ్రహానికి గణపతి పూజతో మొదలై పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక శాంతి హోమం నిర్వహించారు. నూతన విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేశారు. ఈసందర్భంగా శ్రీమాక్షిదేవి సమేత చంద్రమౌళీశ్వర స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాత్రికి అమ్మవారి వద్ద ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించారు. సరస్వతీదేవి విగ్రహాన్ని ఆలయ ఆవరణలో పల్లకీసేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## సంక్షేమ పాలన జగనన్నతోనే



**జలదంకి, అక్టోబర్20, ప్రభాతవార్త** ః రాష్ట్రంలో సంక్షేమపాలన మన జగనన్నకే సాధ్యమని ఉదయగిరి నియోజకవర్గ వై.సి.పి సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి పేర్కొన్నారు.జలదంకి మండలం కేశవరం పంచాయతీలో రెండవరోజైన శుక్రవారం గడప,గడపకు ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగ కేశవరం గ్రామంలోని ఎస్.సి,ఎస్.టి.ప్రధానగ్రామంలంలో ఇంటింటికి తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలగూర్చి వివరించారు.సంక్షేమ ప్రతులను అందజేశారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు,నవరత్నాలు అమలు వంటివి జగనన్న పాలనలో మైలురాళ్ళని చెప్పారు.ఈరోజు ప్రతిగడపకు ప్రభుత్వ ఫలాలు అంతదుతున్నాయంటే ముఖ్యమంత్రి పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు.అన్నివర్గాలవారికి సమన్యాయం చేసిన ఘనత సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.ఈపారదర్శక పాలన ఇలానే కొనసాగాలంటే రాబోయే సాదారణ ఎన్నికల్లో అందురు మరో మారు జగనన్నకు తోడుగనిలవాల్సి న అవసరం ఎంతైనావుందని పిలుపునిచ్చారు.అంతకు ముందు సర్పంచ్ రావిప్రసాద్ ఆద్యర్యంలో ఉపసర్పంచ్ గణాది రవిచంద్ర సహకారంతో గ్రామ పొలిమేర్లలో మేకపాటికి పూలవర్షం మద్య నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.అడుగడుగున మహిళలుఆయనకు హారతులిచ్చి సాదర ఆహ్వానం పలికిన తీరు ఆకట్టుకుంది.ఈకార్యక్రమంలో మండలపార్టీ అద్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డిజట్.పి.టి.సి శివలీలమ్మ,జలదంకి సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డి.నేతలు తమ్మిశెట్టి కోటేశ్వరరావు,మాధవరావు,మహేంద్ర,గణాది కోటేశ్వరరావు,తమ్మిశెట్టి రమణయ్య,వేలమూరు శ్రీధర్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి,ఎస్.వి శేషారెడ్డి,గండు రఘురామిరెడ్డి,ఎనమల ప్రసాద్,వట్టికాళ్ళ బాలయ్య,ఆరోన్ తదితర నాయకులతోపాటు,ఎం.పి.డి.ఒ శ్రీధర్,తహసిల్‌దార్ పద్మావతి,అన్నిశాఖల అదికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ ట్యాంక్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త** కావలి పట్ట ణానికి నీటి సరఫరా చేస్తున్న ఎస్ఎస్ ట్యాం క్‌ను శుక్రవారం కావలి మున్సిపల్ నూతన కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. ఎస్ఎస్ ట్యాంక్‌లో వున్న నీటి మట్టాన్ని తనిఖీ చేశారు. ఎస్ఎస్ ట్యాంక్ ఆవరణలో వున్న నీటిని శుద్ది చేసే మోటార్లను పరిశీలించారు. ము న్సిపల్ డిఇ, వాటర్ వర్క్స్ సిబ్బందితో చర్చలు జరిపారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చూడాలన్నారు. నీటి సరఫరాలో విమర్శలకు తావులేకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు.

## చంద్రబాబు పై అక్కసుతోనే అక్రమ కేసులు



**దుత్తలూరు (వరికుంటపాడు), అక్టోబర్ 20, ప్రభాతవార్త** : మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు పై అక్కసుతోనే అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేసారనీ టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు అన్నారు.చంద్రబాబు కు మద్దతుగా అనంతపురం నుండి అమరావతి వరకు ఆయన చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర శుక్రవారం దుత్తలూరు మండలంలోకి చేరుకుంది.ఈ యాత్రకు దుత్తలూరు టిడిపి మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.అలాగే పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకి ప్రసాద్,మాజీ జెడ్పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ లు స్వాగతం పలికి,సంఘీభావ తెలిపారు.అనంతరం ప్రారంభమైన యాత్ర నర్రవాడలోని శ్రీ వెంగమాంబ ఆలయం వద్దకు చెరుకొని,చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ,నెల్లూరు రూరల్ నియోజకవర్గం బిసి సెల్ నేత మల్లి.సుబ్బరాయుడుదుత్తలూరు మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు,మాజీ జెడ్పిటిసి చీదర్ల మల్లికార్జున ,మండలఎస్సీ సెల్ అధ్యక్షుడు యనమల చిన్నా,నర్రవాడ సర్పంచ్ ఇలారి నాగయ్య,నేతలు నూతంగి తులసీరామ్, తెడ్డుపాడు సర్పంచ్ బోయపాటి.వెంకటరత్నం, పార్టీ కార్యకర్తలు,నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీదేవి అవతారంలో శ్రీచింతాలమ్మ అమ్మవారు



**చేజర్ల, అక్టోబర్20, ప్రభాతవార్త** : విజయదశమి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు చేజర్ల మండలం యనమదలలో వెలసియున్న శ్రీచింతాలమ్మఅమ్మవారు శ్రీసరస్వతీదేవి అవతారంలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా అమ్మవారికి పలు రకాల పుష్పాలతో అలంకరించారు. శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా రోజుకొక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.మహిళలు, పిల్లలు, విద్యార్థులు భారీగా వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మూలానక్షత్రం అంటే అది అమ్మవారి జన్మనక్షత్రమని, చదువల తల్లి సరస్వతీదేవి మానవులకు సకల విద్యల్ని ప్రసాదించి వారిలో జ్ఞానదీపాలను వెలిగించి విద్యాశక్తి ని కలిగిస్తుందన్నారు. శ్రీశక్తులో ఒక మహాశక్తి సరస్వతీదేవి . అతి ప్రనకృతి స్వరూపిణి అయిన దుర్గాదేవి త్రిశక్తి స్వరూపిణిగా శంబుని రాక్షసులను వధించింది. దానికి చిహ్నంగా అమ్మవారిని సరస్వతీదేవిలా అలంకరించారు. సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకోవడం మహాభాగ్యమని భక్తులు తన్మయం చెందారు. అమ్మవారికి ఉభయ కర్తలుగా కాకర్ల శ్రీనివాసులునాయుడు-మాలతమ్మ దంపతులు వ్యవహరించారు. ఉభయకర్తలు రాత్రి 7గంటలకు అమ్మవారి ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. 9గంటలకు పందరిభజన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి వెంకటేశ్వర్లు ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులందరికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## దర్గాలో భక్తులకు ఉచితంగా మంచినీటి ప్యాకెట్లు పంపిణీ



అనుమసముద్రంపేట, అక్టోబర్20, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఏఎస్‌పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ ఖాజా రహమతుల్లా నాయెబే రసూల్ వారి దర్గాలో శుక్రవారం దసరా సెలవుల సందర్భంగా భక్తులు పోటెత్తదంతో ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండడంతో దర్గా ఇఒ మహ్మద్ హుసేన్ చల్లిని మంచినీటి ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసరం మేరకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దసరా సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో దర్శనార్థం వస్తుండడంతో రెండు పూటలా అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని ఇఒ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో దర్గా ఇఒ 2 షేక్‌షరీఫ్, అకౌంటెంట్ ఖాజాహుసేన్, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కావలి మున్సిపల్ నూతన కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. కావలి పట్టణ జనతాపేట సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో పాల్గొన్న ప్రజల్ని ఆయన పేరు పేరున పలకరించారు. ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్‌లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శీనయ్య, కామయ్య, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అలంకారంలో వింధ్యపరమేశ్వరి



**వింజమూరు, అక్టోబర్20, ప్రభాతవార్త** : వింజమూరు పట్టణానికి నైరుతిదిక్కున కొండపై వెలసియున్న శ్రీ వింధ్యపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వింధ్యపరమేశ్వరి అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా ఆలా శ్రీనివాస రావు-వెంకటశారదాదేవి దంపతులు వ్యవహరించారు. .

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి



**వింజమూరు, అక్టోబర్20, ప్రభాతవార్త** : వింజమూరు మండలం గుండెమడగల గ్రామానికి చెందిన లెక్కల శేషాద్రిరెడ్డి(49) ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి తిరుపతి వైద్యశాలలో చికిత్స పొందుతుండగా శుక్రవారం మృతిచెందాడు. ఈనెల 1వతేదీన సోమలరేగడ గ్రామం వద్ద రోడ్డుప్రమాదానికి గురై తలకు బలమైన గాయం కావడంతో శేషాద్రిరెడ్డిని చికిత్సకు నెల్లూరుకు తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఆయనను తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలేకోలేని శేషాద్రిరెడ్డి మృతిచెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. శేషాద్రిరెడ్డి మృతితో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## సరస్వతీదేవి అలంకారంలో బాలచౌడేశ్వరి అమ్మవారు



వింజమూరు, అక్టోబర్20, ప్రభాతవార్త : వింజమూరు బిసికాలనీలో వెల సి యున్న శ్రీశ్రీ బాలచౌడేశ్వరి దేవస్థా నంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పుం స్కరించుకొని శుక్రవారం అమ్మవారు సరస్వతీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉభయకర్తలుగా భోజనపు గోపి-పద్మ, పప్పూరి వెంకటరత్నం, హజరత్తయ్య, ఆనంద్, బాలాజీ, ఆంజనేయులు, నరశింహ దంపతులు వ్యవహరించారు. ఈకార్యక్రమాలను ఆలయ పూజారి గంగాధరాచార్యులు నిర్వహించారు.

## నవరాత్రులలో దేవి పూజల ద్వారా భగవత్ అనుగ్రహం



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు20ప్రభాతవార్త** నవరాత్రులలో దేవి పూజలు చేయడం ద్వారా మానవులకు భగవత్ అనుగ్రహం లభిస్తుందని పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమ నిర్వహాకురాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. కోనలోనిమణిధ్వీప మహాసంస్ధానంలోని శ్రీ లలితాంభికా దేవి, శ్రీ మహా సరస్వతీ దేవి, శ్రీ మహాలక్ష్మీ దేవిలకు నిర్వహి స్తున్నశరన్నవరాత్రోత్సవాలలో 6వ రోజైన శుక్రవారం శ్రీ లలితాంభికా దేవి, శ్రీ మహాలక్ష్మీ దేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకు కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో పాలు, పెరుగు,నెయ్యి, తేనే.పంచదార, పసపు,కుంకుమ,చందనం, పలు రకాలైన పండ్ల రసాలు, వివిద రకాలైన సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి హారతులు సమర్పించారు. అనంతరం శ్రీ మహాకాళేశ్వరుడు, శ్రీ మహాకాళేశ్వరీ అమ్మవార్లను పల్లకిలో యాగశాలకు తీసుకువచ్చి పూజలు నిర్వహించారు. తదుపరియాగశాలలో శ్రీ మహా గణపతి హోమం, శ్రీ లలితాదేవి సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం,నవగ్రహ శాంతి హోమం,శ్రీ లక్ష్మీనృసింహ స్వామి హోమం నిర్వహించారు. ఈ దినం ప్రత్యేకంగా శ్రీ సుబ్రమణ్య మూల మంత్ర హోమం,శ్రీ నాగేంద్ర మూల మంత్ర హోమం, శ్రీ సర్ప సూక్త హోమం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు.తదుపరి అమ్మ విజయేశ్వరీ దేవి హోమ గుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. సాయంత్రం శ్రీ లలితాసహస్రనామ సామూహిక కుంకుమార్చణ, దేవి సంకీర్తనలు,కమల హారతులు, సహస్ర జ్యోతుల దివ్య మంగళ హారతులు,వింజామరఊయల సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లలితాంభికా దేవికి శాఖాంభరీ ఆలంకారం నిర్వహించి, గజవాహనంపైఆశ్రమంలోని మాఢవీధులలో అత్యంత వైభవంగా మంగళవాయిద్యాలు, బాణసంచా కాల్పుల మద్య క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున అమ్మవారి శరన్నవరాత్రోత్సవాలలో పాల్గోనేందుకు వివిద ప్రాంతాల నుండి వచ్చినభక్తులకు, కావలసిన భోజన.వసతి ఏర్పాట్లను ఆశ్రమ నిర్వాహకులు పులిపాటి రేవతమ్మ, పులిపాటి విజయ్ భరత్,పులిపాటి విజయ్ గోకుల్, పులిపాటి సింధూ, పులిపాటి సౌమ్యలు పర్యవేక్షించారు. కరుణామయి విద్యాలయాల సిబ్బంది భక్తులకు సేవలందించారు.

## ఈదూరులో జగనన్న ఆరోగ్య సురక్ష



**తోటపల్లి గూడూరు, అక్టోబర్20 ,ప్రభాతవార్త** మండలంలోని ఈదూరు సచివాలయ పరిధిలోని ప్రభుత్వ ఉన్న త పాఠశాల నందు శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును స్ధానిక సర్పంచ్ టంగు టూరుశ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండపం పంచాయతీ ఈదూరు పరిసర గ్రామాల నుంచి సుమారు 420మంది,వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకొని మందులు తీసుకున్నారు.ఈదురు గ్రామ వైకాపానేత,సామ్యుడు,మితభాషి,స్నేహశీలి ఆయినటువంటి మాజీ మండల కన్వీనర్ టంగుటూరు పద్మనాభరెడ్డి,సురక్ష ఆరోగ్య క్యాంపును పరిశీలించి నిర్వహించిన వైద్య చికిత్సల పట్ల,సంతృప్తిని వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని సురక్ష క్యాంపులు నిర్వహించడాన్ని అభినందించారు.నియోజకవర్గ మంత్రి కాకాణి సేవలను పద్మనాభరెడ్డి కోనియాడారు.ఎంపీడీవో హేమలత మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ ద్వారా మెరుగైన చికిత్సలు,కంటి వైద్యం,ఇతర సేవలు అందుతున్నాయన్నారు.క్యాంపు నిర్వహించడంలో సహకరించిన వైద్య ఆరోగ్య సిబ్బందిని స్థానిక నేతలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. మండల తహశీల్దార్ లావణ్య,ఈఓపిఆర్డి నారాయణరెడ్డి,వరిగొండ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ రాధిక, ఎంపిహెచ్ ఓ కృష్ణారెడ్డి,పంచాయతీ కార్యదర్శులు జి.గీతాకుమారి,శ్రీనివాసులు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుప్తనిధుల ముద్దాయిలు అరెస్టు

**ఉదయగిరి, అక్టోబర్20, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగి రిలోని కొండమీద గత జూన్ నెలలో జరిగిన గుప్తనిధుల వ్యవ హారంలో ప్రకాశం జిల్లాకు చెందిన కుప్పు శ్రీను మృతిచెందడం జరి గింది.ఆ కేసు విచారణలో భాగంగా ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.గిరిబాబు ముద్దాయిల నుంచి కీలకమైన సమాచారం రాబ ట్టారు.ముద్దాయిలు ఇచ్చిన సమాచారం మేరకు ప్రకాశం జిల్లా అద్దం కికి చెందిన షేక్.మహబూబ్ సుభాని,సిహెచ్ శ్రీనివాసు లురెడ్డి ఇద్దరిని శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.వారు ఇరువు రిని ఉదయగిరిసివిల్ జడ్జి ముందు హాజరుపరచగా ఆయన వారికి రిమాండ్ విధించారు.ఈ కేసులు ఉదయగిరి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిలను అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న సిఐ గిరిబాబు



ఉదయగిరి, అక్టోబర్20, ప్రభాతవార్త ఉదయగిరి మండ లంలోని దాసరిపల్లి వద్ద జరిగిన ద్విచక్ర వాహన యాక్సిడెంట్‌లో దంపతులకు తీవ్ర గాయాల య్యా యి.నెర్రవాడ గ్రామంలోని తమ బంధువులు ఇంట్లో శుభకార్యానికి వెళ్లి వస్తున్న వెలుగూరి కోటయ్య ,లక్ష్మమ్మ దంపతులు దాసరిపల్లి వద్ద తమ ద్విచక్ర వాహనంలో వస్తుండగా వెనుక టైర్ పేలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు వారు తెలిపారు.అదే మార్గంలో ఉదయగిరికి వస్తున్న సిఐ వి.గిరిబాబు క్షతగాత్రులను చూసి తన వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.లక్ష్మమ్మకు తలకి తీవ్ర గాయం కాగా ఆమె భర్తకు స్వల్ప గాయాలైయ్యాయి.తమ వాహనంలో ఆసుపత్రికి తరలించి వెంటనే వైద్యం అందేలా చూసిన సిఐ గిరిబాబుకి వారి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల్లో బెల్టు దుకాణాలను తొలగించండి



నెల్లూరు అక్టోబర్ 20, ప్రభాతవార్త-వైద్యం ఎన్నికలకు మునుపు పాదయాత్రలో మద్యపానాన్ని నిషేధిస్తానని చెప్పిన జగన్ కనీసం గ్రామాల్లో ఉన్న బెల్టు దుకాణాలనైనా వెంటనే తొలగించాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో చేజర్ల విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో మంచినీళ్ళైనా దొరకని గ్రామాలు ఉన్నాయేమో కాని, మద్యం దొరకని గ్రామాలేవన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో మద్యం దుకాణాలు ఉంటే వారు లాభాపేక్ష కోసం, విక్రయాలు పెంచుకోవడం కోసం బెల్టు దుకాణాలను ఏర్పాటు చేస్తారని, అదే ప్రభుత్వం మద్యం దుకాణాలు నడిపితే బెల్టు షాపులు ఉండవని, అందుకే మద్యాన్ని ప్రభుత్వం నడుపుతోందని జగన్ చెప్పారని, అయితే నేడు ప్రతి గ్రామంలో మద్యం బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని, ప్రతి గ్రామంలో రెండు బెల్టు దుకాణాలు వెలిశాయన్నారు. ఇప్పుడు కొత్తగా వైసీపీ పాలనలో కనివినీ ఎరుగనిరీతిలో మొబైల్ బెల్టు షాపులు కూడా వచ్చాయని, ఫోన్ కొడితే ఇంటికే నేరుగా మద్యం వస్తుందని చేజర్ల ఆరోపించారు. గతంలో ఫోన్ కొడితే ఇంటికి ఆహారం వచ్చేదని నేడు మద్యం వస్తుందన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాశిరకం మద్యం వల్ల రోజు కొన్ని వందలమంది త్రాగి చిన్నవయస్సులోనే ప్రాణాలు కోల్పోతున్నారని, దీంతో ఎన్నో వేలాది కుటుంబాలు రోడ్డుపాలు అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మద్యపాన నిషేదం దేవుడెరుగ, ఇప్పటికైనా మాట తప్పిన జగన్ కనీసం గ్రామాల్లో బెల్టు షాపులను మూయించాలని వెంకటేశ్వర్లురెడ్డి డిమాండ్ చేశారు.

## మోహిని అలంకారంలో అన్నపూర్ణాదేవి



వింజమూరు, అక్టోబర్20, ప్రభాతవార్త : వింజమూరులోని శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నపూర్ణాదేవి మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . ఉభయకర్తలు స్థానిక సత్యనారాయణ షాపింగ్ మాల్ నుండి ఏల్చూరి కుటుంబ సభ్యులు ఉభయాన్ని మేళతాళాలతో, బాణాసంచా మోతలతో , కోలాటం మధ్య శివాలయాన్ని చేరుకున్నారు. ఉభయకర్తలుగా ఏల్చూరి వెంక టేశ్వర్లు-లక్ష్మీతాయారు, ఏల్చూరు పాండురంగమన్నార్-నాగరత్నమ్మ, ఏల్చూరు వెంకటాచలంశెట్టి- సీతమ్మ, ఏల్చూరు రాధాకృష్ణ మూర్తి-రంగనాయకమ్మ, ఏల్చూరు శ్రీనివాసులు-విజయమ్మ, ఏల్చూరు మురళీనా రాయ ణగుప్త-విజయ, వారి కుటుంబ సభ్యులు ఏల్చూరు వెంకటరంగారావ్-విజయలక్ష్మి, ఏల్చూరు వెంక టకృష్ణారావ్-స్వర్ణలక్ష్మి, ఏల్చూరు లక్ష్మీనారాయణరావ్-వెంకటసుప్రజ, ఏల్చూరి శ్రీనివాస ప్రసాద్-లీలావతి, ఏల్చూరి శ్రీధర్-మాధవి, ఏల్చూరు సత్యనారాయణ-స్వర్ణలక్ష్మి,ఏల్చూరుసతీష్‌కుమార్-లక్ష్మీతులసి, వెంకటసురేష్-గీతాలక్ష్మి, విజయభాస్కర్-జ్యోతి, కృష్ణ-లావణ్య దంపతులు పాల్గొన్నారు. ఆలయప్రధానఅర్చకులు ఫణికుమార్‌శర్మ, నరశింహశర్మ, సుబ్రహ్మణ్యంశర్మ, సత్యనీరేయణశర్మల ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

### - మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ




**బుచ్చి అక్టోబర్ 20 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసినా ఒ అద్భుతమని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ప్రశంసించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని 10, 11,12 వార్డులకు సంబందించి శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో ఆమె మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ చేయాలన్న సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టి స్పెషలిస్టు డాక్టర్ల చేత పేద ప్రజలకు వైద్యసేవలు అందించారని అన్నారు. ఈకార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది కి కార్పోరేట్ వైద్యం అందుతుందని చెప్పారు. పల్లెల్లకు స్పెషలిస్టు డాక్టర్లు వచ్చి వైద్యం చేసిన చరిత్ర ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే జరిగిందని ఆమె ప్రశంసించారు. రానున్న రోజులలో ప్రజలందరు మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని, అలాగే కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా మంచి మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆమె ప్రజలకు మందులు పంపీణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పెంచలశ్యామ్, కమీషనర్ చంద్రశేకర్‌రెడ్డి బుచ్చి నగరపాలక పంచాయితీ వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, బుచ్చి మండలపార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి ,కౌన్సిలర్లు రాచూరు సత్యనారాయణ, శివకుమార్‌రెడ్డి, కె. యానాదిరెడ్డి, షేక్ షకిలాబేగం, కంతా అనంతమ్మ, బిట్రగుంట ప్రమీలమ్మ, చీర్ల ప్రసాద్‌యాదవ్, ఇన్నమూరి నరసింహరావు, రహమ త్,ాషాబెళ్ళం మల్లారెడ్డి, కోడూరు మధుసూదన్‌రెడ్డి, వైసిపి యూత్‌నాయకులు చిరమణ సురేష్, కోడూరు శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ అల్లాబక్ష, ఇనమూరి నరసింహరావు , బిట్రగుంట సురేష్, రామచంద్రాపురం వైసిపినాయకులు పెంచలయ్య, స్పెషలిస్టు డాక్టర్లు, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు, తదితరులు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ కార్యకర్తలను అభినందించిన చైర్‌పర్సన్** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలించిన చైర్‌పర్సన్ మోర్ల సు ప్రజ, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి కౌన్సిలర్లు, అధికారులు వారిని అభినందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సెక్టార్ సూపర్‌వైజర్ శకుంతల సూచనల మేరకు స్టాల్స్ అన్ని రకరకాల చిరుదాన్యా లు, కూరగాయాలు, ఆకుకూరలు, పండ్లు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పి .రాజేశ్వరీ, వై వరలక్ష్మీ, జీ ,వనజ, ఫైరోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశే జగనన్న లక్ష్యం



**బిట్రగుంట, అక్టోబరు 20 ప్రభాతవార్త** రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ బిట్2 సచివాలయ పరిధిలో రామస్వామిపాళెం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు, వారి కుటుంబం ఆరోగ్యంగా వుండాలని ఇందుకోసం ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలతో పాటు ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన లభిస్తుందన్నారు. అంతకుముందు ఆయన ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ని పరిశీలించడంతో పాటు ఆరోగ్య సురక్ష శిబిరంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు. ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గండూరు మంజుల, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, మండల వైసిపి అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు, కొండబిట్రగుంట దేవస్థాన ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు పాశం రవీంద్రబాబు, ఎంపిటిసి సభ్యులు ఎ.కె. సుందర్‌రాజ్, పార్టీ నేతలు గండూరు శ్రీనివాసులు, మేకల శ్రీనివాసులు, వార్డుసభ్యులు, సచివాలయ సిబ్బంది, ఎఎన్‌యంలు, ఆశావర్కర్లు, వార్డువాలంటీర్లు పాల్గొన్నారు.

**నేడు ఎస్వీపాళెంలో...** మండలంలోని ఎస్వీపాళెం సచివాలయ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు.

## ఆదరణ కేంద్రానికి కావలి ఉషా నర్సింగ్ హోమ్ వితరణ




**బిట్రగుంట, అక్టోబరు 20 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరులోని భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి కావలి పట్టణానికి చెందిన ఉషా నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సతీష్ 250 కిలోల బియ్యాన్ని శుక్రవారం వితరణగా అందజేశారు. ఆదరణ కేంద్రానికి వితరణగా అందజేసిన డాక్టర్ సతీష్, ఉషారాణి దంపతులకు ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె. సింహాద్రిరావు కృతజ్ఞతలు తెలిపారు.

## డయల్ యువర్ డియంలో వచ్చిన సమస్యలు పరిష్కరిస్తా

**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త** డయల్ యువర్ డియం కార్యక్రమంలో సూచనలు, సమస్యలు తెలియజేశారని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం డయల్ యువర్ డియం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రజలు ఎక్కువ మంది పాల్గొని సమస్యలు, తెలియ జేశారు. ఈ సందర్భంగా డియం శ్రీనివాసులు మాట్లాడారు. రాజుపాలెంకు చెందిన మహేష్ ప్రతి రోజు నెల్లూరు-కావలి మధ్య ప్రయాణించే ఉద్యోగులకు అనుకూలంగా సాయంత్రం కావలి,



నెల్లూరు బస్సు వేళలను సవరించమని కోరారన్నారు. వెంటనే సవరిస్తామని చెప్పానన్నారు. కొండాపురంకు చెందిన బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, భాస్కర్‌లు కొండాపురం, ఆదిమూర్తిపురం, చింతలదేవి మీదుగా ఉదయగిరికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారన్నారు. రూట్ సర్వే నిర్వహించి సాధాసాధ్యాలు పరిశీలిస్తామని తెలిపానన్నారు. పెద్దపవని సర్వీస్‌ని చిన్నపవని వరకు పొడిగించాలని రమేష్ కోరగా పొడిగిస్తానని చెప్పడం జరిగిందన్నారు. డయల్ యువర్ డియంకు 11 మంది ప్రయాణికులు స్పందించడం పట్ల డియం శ్రీనివాసులు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కె.వి.ఆర్.బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్‌లు పాల్గొన్నారు.

## చింతంవారి వీధి రోడ్డుకు మరమ్మతులు చేయండి

**కావలి రూరల్, అక్టోబరు 20 ప్రభాతవార్త** కావలి తుమ్మలపెంట రోడ్డు నుండి హరిజనవాడకు వెళ్లే చింతంవారి వీధిలోని సిమెంట్ రోడ్డుకు శాశ్విత ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని వైఎస్‌ఆర్ రైతు సంఘం నాయకులు మెట్టు మాల్యాద్రి యాదవ్ కోరారు. ఈ వీధిలోని సిమెంట్ రోడ్డు మొత్తం గుంతలమయమై వుందని తెలిపారు. దీనివల్ల వాహనదారులు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందికరంగా వుందని తెలిపారు. ఈ రోడ్డు గుండా ప్రతి నిత్యం వందలాది మంది ప్రయాణిస్తుంటారని తెలిపారు. ఈ రోడ్డు అస్తవ్యస్తంగా వుండటంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నూతన మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని నూతనంగా రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## జామియా మసీదులో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ప్రార్ధనలు



**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త** కావలి రైల్వే రోడ్డులోని జామియా మసీదులో శుక్రవారం ముస్లింలతో కలిసి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మూడో సారి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించడంతో జామియా మసీదులో ఆయనకు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ముస్లిం సోదరులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే ముస్లిం సోదరులను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, ముస్లిం పెద్దలు షాహుల్, నజీర్‌బాషా, దస్తగిరిబాషా, నాయబ్ రసూల్, అన్సర్, నవాజ్‌ఖాన్, ఖమర్‌బాబు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కావలి రచయిత మహ్మద్ ఖదీర్‌బాబుకు వైఎస్‌ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు



**కావలి రూరల్, అక్టోబరు 20 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కావలికి చెందిన సుప్రసిద్ధ రచయిత మహ్మద్ ఖదీర్‌బాబుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్‌ఆర్ అచీవ్‌మెంట్ అవార్డును 2023 సంవత్సరానికి ప్రకటించింది. గత మూడేళ్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తున్న సర్వోన్నత పురస్కారం వైఎస్‌ఆర్ అచీవ్‌మెంట్ అవార్డును 2023 సంవత్సరానికి ఖదీర్‌బాబుకు అందజేయనున్నది. ఈ అవార్డు కింద 5 లక్షల రూపాయల నగదు, మెమెంటోను నవంబరు 1వ తేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఖదీర్‌బాబు అందుకోనున్నారు. ఖదీర్‌బాబు రాసిన 'దర్గామిట్ట కతలు', 'పోలేరమ్మ బండ కతలు', 'న్యూ బాంబే టైలర్స్' విశేష ఆదరణ పొందాయి. 'బియాండ్ కాఫీ' 'మెట్రో కథలు' పుష్పజాన్ కతలు', 'కథలు ఇలా కూడా రాస్తారు' వంటివి ఖదీర్‌బాబు రచించారు. మహ్మద్ ఖదీర్‌బాబు 1972లో జన్మించారు. ఆయన కావలి విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి. ప్రస్తుతం సీనియర్ జర్నలిస్ట్‌గా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.

**ఖదీర్‌బాబుకు అవార్డు రావడం పట్ల హర్షం...** కావలికి చెందిన మహ్మద్ ఖదీర్‌బాబుకు వైఎస్‌ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించడం పట్ల విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ శారద హర్షం వ్యక్తం చేశారు. ఖదీర్‌బాబు మా పాఠశాల పూర్వ విద్యార్థి అని తెలిపారు. ఖదీర్‌బాబుకు వైఎస్‌ఆర్ అచీవ్‌మెంట్ రావడం కావలి విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలకు, జవహర్ భారతి కళాశాలలకే గాక కావలి పట్టణానికి గర్వకారణమని తెలిపారు.

## వైకాపా నేతల కొట్లాట ....

### మాజీ కన్వీనర్ నివాసం పై దాడికి యత్నం చేసిన మరో వర్గం ...

### కేసుల వరకు దారి తీసిన వైనం



**వరికుంటపాడు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** అధికార వైకాపా పార్టీ లో వర్గ విభేధాలు తీవ్ర స్థాయికి చేరుకునీ, ఓ వర్గం పై మరో వర్గం ఇళ్ళ పై దాడి చేసుకునే స్థాయికి వెళ్ళింది. వైకాపా సీనియర్ నాయకులు, మాజీ మండల కన్వీనర్ గంగవరపు పుల్లయ్య నాయుడు గత రెండు రోజుల క్రితం మాజీ ఎఎంసి చైర్మన్ అలీ అహ్మద్ వర్గం నేతలను తిట్టారనే కారణంతో గురువారం ఆయన వర్గీయులు గొల్లపల్లి గ్రామంలోని గంగవరపు పుల్లయ్య నాయుడు ఇంటి వద్ద కు వెళ్ళి పుల్లయ్య కోసం వెతగగా అతను లేక పోవడంతో ,వారి కుటుంబ సభ్యులపై దాడి చేసినట్లు మండలంలో కోడై కూస్తున్న విషయం చర్చినీయంశంగా మారింది. ఈ ఘటన తో మండలంలోని అధికార పార్టీ నేతలు తమలో తామే దాడులు చేసుకోవడం ,ఆ దాడుల్లో అదే గ్రామానికి చెందిన పుల్లయ్య అనుచరుడు అయిన బత్తల నరసింహారావు అనే వ్యక్తి ఇంటిలోకి చోరబడి, పుల్లయ్య కోసం వెతకడం, అతని ఫోన్ లాక్కొని కులం పేరుతో సైతం దూషించినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. అలాగే ఈ ఘటనలో పాలు పంచుకున్న పలువురు అలీ అహ్మద్ వర్గీయులు పై పుల్లయ్య నాయుడు సతీమణీ కేసు పెట్టాడం తో పోలీసులు మంది పై ఎఫ్ఐఆర్ నమోదు చేయక తప్పలేదు.

**కన్వీనర్ పదవి తెచ్చిన తంటా :** వరికుంటపాడు మండల కన్వీనర్ పదవి కై సాగుతున్న రణరంగంలో భాగమో మాజీ కన్వీనర్ పుల్లయ్య నాయుడు ఇంటి పై దాడికి కారణం అనే విషయం తేటతెల్లమవుతుంది. బుధవారం నాడు నడిచిన హైడ్రామా లో కొంతమంది మాజీ ఎఎంసి చైర్మన్ అలీ అహ్మద్ వర్గీయులు తమ వర్గానికి చెందిన మందలపు తిరుపతి నాయుడు ను పార్టీ మండల కన్వీనర్ అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టండంతో అగ్గి రాజుకుంది. అనంతరం ప్రస్తుత కన్వీనర్ అంద్రా బాలగురవారెడ్డి తమ వర్గంతో కలిసి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి తో ఫోన్ లో సంభాసించడం, అనంతరం కన్వీనర్ పదవి మార్పు జరగలేదంటూ వాట్సాప్‌ల్లో పోస్టులు పెట్టడం ,అదే సమయంలో పుల్లయ్య నాయుడు అలీ అహ్మద్ వర్గం ను ఎదో మాట్లాడినట్లు సమాచారం, ఆ మాటాలకు ఆగ్రహించిన అలీ వర్గీయులు పుల్లయ్య నాయుడు ఇంటిపై దాడులకు ప్రధాన పాత్ర వహించినట్లు మండల ప్రజలు చర్చించుకొవడం విశేషం...ఏది ఏమైన బలమైన సామాజిక వర్గానికి చెందిన పుల్లయ్య నాయుడు ఇంటి పై దాడులు జరగడం ఆ పార్టీ కి చాలా నష్టం చేకూర్చే అవకాశం ఉన్నట్లు సమాచారం ...

## వీర జవాన్లను ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు, అక్టోబర్20 ప్రభాతవార్త :** దేశ స్వాతంత్ర్యంలో తమవంతు కీలకపాత్ర పోషించిన వీర జవాన్లను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మిలటరీలో పనిచేసిన వీర జవాన్లకు శాలువా పూలమాల మెమెంటోతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాద్ కీ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత కూడా ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు పూజ్య బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పూర్ణకుంభంలో ఏర్పాటు చేసిన మట్టి కలశంతో కోవూరు పురవీధుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, పొదుపు మహిళలు త్రివర్ణ పతాకాన్ని చేబూని ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, ఎంపీడీవో శ్రీహరి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గ్రామ సర్పంచ్‌లు లక్ష్మీకుమారి, విజయ, వెంకటరమణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, వై. చెంచులక్ష్మమ్మ, ఏపీఎం వెంకటస్వామి, సచివాలయ కార్యదర్శి ప్రసాద్, తదితరులు ఉన్నారు. అనంతరం మిలటరీలో పనిచేసి పదవీ విరమణ చేసిన వీర జవాన్లు ఎల్. వెంకటేశ్వర్లు, డి. విజయ్‌కుమార్, ఎస్‌కే గౌస్ మొహిద్దీన్, ఎస్‌కే కరిముల్లా, మస్తానయ్యలను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు.

## ఇనమడుగు సెంటర్‌లో రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు పరిశీలన

**కోవూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కోవూరులోని ఇనమడుగు సెంటర్ ప్రాంతంలో ఉన్న రైల్వే గేట్ ప్రాంతంలో అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు ఆర్అండ్‌బీ , రైల్వే శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పరిశీలన చేపట్టారు. ఈ అండర్ బ్రిడ్జి ఏర్పాటు వలన ఈ ఇనమడుగు సెంటర్ రైల్వే బ్రిడ్జి ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తీరే పరిస్థితి వస్తుందని అంచనా.. దీనికి సంబంధించిన స్థల సేకరణను ఆర్అండ్‌బీ ఈఈ రామకృష్ణ ప్రసాద్, డీఈ కె. వేణుగోపాల్, ఏఈ భరత్, రైల్వే శాఖ ఎస్ఎస్ఈ బాబురావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్‌లు పరిశీలన చేపట్టారు.

## దళిత ద్రోహి జగన్ రెడ్డి.....

### మంత్రుల పై విరుచుకుపడిన ..ఎంఎస్ రాజు



**వరికుంటపాడు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సాగుతున్న నియంత, నిరంకుశ పాలన, రాజహింస ద్వారా దళితులపై జరుగుతున్న దాడులతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దళిత ద్రోహి గా మిగిలారనీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా అనంతపురం నుండి అమరావతి కి వరకుటిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం వరికుంటపాడు కు చేరుకుంది. ఈ యాత్ర కు వరికుంటపాడు టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూధన్ రావు ఆధ్వర్యంలో జడదేవి వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వరికుంటపాడు వద్ద జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్‌రాజు మాట్లాడుతూ అధికార వైకాపా పాలనపై, దళితులపై జరుగుతున్న దాడులను ఖండించలేని ఎస్సీ, బిసి మంత్రులు గ్రామాల్లోకి వస్తే చెప్పులతో కొట్టాలనీ పిలుపునిచ్చారు.. రాష్ట్రం అంధకారంలోకి కూరుకుపోయిందనీ, ఫ్యాక్షనిస్టు పరిపాలనలో ప్రజాస్వామ్యం కూనీ అయిందనీ ధ్వజమెత్తారు. హత్యల్లో, అత్యాచారాల్లో మన రాష్ట్రం దేశంలోనే ప్రధమ స్థానంలో నిలిపిన మహానీయుడు జగన్ రెడ్డి అనీ హెద్దేవా చేశారు. యాత్ర ల పేరుతో ముఖ్యమంత్రి కాళ్ల దగ్గర కూర్చోనే దళిత మంత్రులు దళిత వాడల్లోకి వస్తున్నారనీ ,ఆ భానిసలను చెప్పులతో, రాళ్ళతో తరిమి తరిమి కొట్టాలన్నారు. సలహాలదారుల పేరుతో ఒకే సామాజిక వర్గానికి కొమ్ము కాస్తు పదవులు కట్టబెట్టి, ప్రజా సొమ్మును తగలేస్తు, రాచమర్యాదులు చేస్తున్న జగన్‌రెడ్డి, ఎస్సీ ,ఎస్టి, బిసి, మైనారిటీల వర్గాల సంబందించిన కార్పోరేషన్ చైర్మన్ లకు కనీసం కార్యాలయాలు లేక, నిధులు కేటాయింపు లేక ,కేవలం తమ కార్ల పై బోర్డులకే పరిమితం అయ్యారు. ఇదా నీవు దళితులపై చూపుతున్న సామాజిక పాలన అనీ ఆయన ప్రశ్నించారు. అరె మూర్ఖుడా అంటూ మంత్రి మేరుగా నాగార్జున పై, ముసలోడు, ప్రబుద్దుడు అంటూ మంత్రి నారాయణ స్వామి నీ, మోకాళ్ళ పై కూర్చోనీ బానిసత్వం చేసే వాడా అంటూ మంత్రి పినెపా విశ్వరూప్ లపై ఘాటు వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేయించీ, జైలులో ఉంచి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్‌రెడ్డి కి తగిన విధంగా 2024 లో ప్రజలు బుద్ధి చెపుతారన్నారు. కార్యకర్తలు కూడా కష్టపడి పనీ పార్టీ గెలుపుకు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్పి చైర్మన్ చెంచలబాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కాకి ప్రసాద్, అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, నాయకులు పోకా మహేష్, తాతపూడి లాభాన్, నందిపాటి ఆరోన్, తెల్లగొర్ల వెంకటయ్య, జనసేన మండల అధ్యక్షుడు రసూల్‌పఠాన్, దుత్తలూరు మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, మండల పార్టీ కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం, ఉదయగిరి మండల కన్వీనర్ బయ్యన్న ,నేతలు నల్లగొర్ల వెంకశరావు, వెంగయ్య, పులివర్తి ప్రసాద్, బత్తల కొండయ్య, మైనంపాటి కొండయ్య నాదెండ్ల నారయ్య పాల్గొన్నారు.

## కాటంరెడ్డి వంశస్థులచే ఆలయం అభివృద్ధి




**కోవూరు, అక్టోబర్20 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి వారి దేవస్థానం 500 సంవత్సరాలకు పూర్వ చోళరాజులచే నిర్మించబడినదని శాసనముల ద్వారా తెలియజేయడం జరిగిందని దేవాదాయ ధర్మాధాయ శాఖ ఇన్‌స్పెక్టర్ చైతన్య, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దర్గయ్య తెలిపారు. స్థానిక ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1850వ సంవత్సరానికి పూర్వమే ఈ ఆలయానికి చైర్మన్లుగా కాటంరెడ్డి వంశీయులైన కాటంరెడ్డి పెద్ద సుబ్బారెడ్డి, కాటంరెడ్డి రంగారెడ్డి, కాటంరెడ్డి రామిరెడ్డి, కాటంరెడ్డి వెంకురెడ్డిలు వ్యవహరించి దేవస్థానం అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించారన్నారు. ప్రస్తుతం ఈ ఆలయానికి కాటంరెడ్డి వంశీయులైన కాటంరెడ్డి కృష్ణారెడ్డి చైర్మన్‌గా ఉంటూ వారి కుటుంబ సభ్యుల సహకారంతో దేవాదాయ , ధర్మాదాయ శాఖ అధికారుల ఆమోదపు ఉత్తర్వులతో 1.50 కోట్ల పైగా వెచ్చించి ఈ ఆలయాన్ని పున:నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా స్వామివారికి విశాలమైన ప్రాకారము, ఆలయం చుట్టూ అత్యంత సుందరంగా అమ్మవారి అష్టలక్ష్మి దేవత విగ్రహాలు స్వామివారి దశావతారాలను నిర్మించడం జరిగిందన్నారు. దీంతో పాటు దేవస్థానానికి కార్యాలయ భవనము, కళ్యాణ మండపం, వధూవరుల వసతి గదులు వాహనశాల, ఐదు అంతస్థుల రాజగోపురాన్ని అత్యంత సుందరంగా రంగులతో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ ఆలయాన్ని పున: నిర్మాణం చేసిన కాటంరెడ్డి వంశీయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో ఈ ఆలయ పున: నిర్మాణ కార్యక్రమం అంగరంగ వైభవంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌స్వామి, ధర్మకర్తల మండలి సభ్యులు పోలుదాసు వెంకట నాగ సునీల్, పూనూరు వెంకటేశ్వర్లురెడ్డి, బుజ్జమ్మ, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, సంపూర్ణమ్మ, రుత్వికులు శేఖర్‌స్వామి, తదితరులు ఉన్నారు.

## యువతలో నైతిక విలువలు పెంపొందించేందుకే ..




**కోవూరు, అక్టోబర్20 ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని అందులో భాగంగా మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ ఏ. మహేంద్రరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరించి దానిని ఒక కలశంలో ఏర్పాటు చేసి ఢిల్లీకి పంపేలా చర్యలు తీజుకోవడం జరుగుతుందన్నారు. ఆ ప్రాంతంలో అమృత వనాన్ని ఏర్పాటు చేసి అందులో స్వాతంత్ర్య సమపార్జనకు కృషి చేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యువతలో అంతరించిపోతున్న నైతిక విలువలను పూర్తిస్థాయిలో అవగాహన పెంచేందుకే ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, ఎంపీడీవో శ్రీహరి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గ్రామ సర్పంచ్‌లు లక్ష్మీకుమారి, విజయ, వెంకటరమణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, వై. చెంచులక్ష్మమ్మ, ఏపీఎం వెంకటస్వామి, సచివాలయ కార్యదర్శి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న న్యాయవాదుల నిరాహార దీక్ష



**కోవూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ప్రతి పిటిషన్‌పై 20 రూపాయలు వెల్‌ఫేర్ స్టాంపు వేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ కోవూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 5వ రోజుకు చేరుకున్నాయి. వెల్‌ఫేర్ స్టాంపును రద్దు చేసేంతవరకు తమ దీక్షలు ఆగవని ఈ సందర్భంగా పలువురు సీనియర్ న్యాయవాదులు పేర్కొన్నారు. శుక్రవారం దీక్షలో న్యాయవాదులు జి. శ్రీనివాసరావు, సీహెచ్ చంద్రమోహన్, వి. రాంబాబు, బి. స్వర్ణలత, పి. సునీల్‌కుమార్, పి. స్టాలిన్, ఎం. శ్రీనివాసులు, జి. శ్యామాచార్యులు, వీవీ ఉమామహేశ్వర్, పి. వెంకటేశ్వర్లు ఉన్నారు.

